


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 15 జూన్ 2024 10 పేజీలు


## వరుణ దేవా..

# కరుణ రాద..!

- మొలకెత్తని విత్తనాలు.
- ప్రభుత్వ ప్రణాళిక వెనక్కి..?.
- వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులు.





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వానమ్మా.. వానమ్మా.. వానమ్మా... ఒక్కసారైనా వచ్చి పోవే వానమ్మా.. అంటూ ఓ సినిమాలోని పాట గుర్తుచేస్తుంది. మండలంలో వర్షం కురిసినట్టే కురిసి మొహం చాటే యడంతో విత్తనాలు నాటిన రైతులు వరుణ దేవా కరుణ రాదా అంటూ ఆకాశం వైపు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై వాతావరణమంతా చల్లబడుతుందని ఆశించిన రైతులు వరుణుడి కోసం ఎదురుచూడక తప్పడం లేదు. ఋతుపవనాలు ఆల స్యంతో రెండు వారాలైన ఒక్క వర్షం కురవక పోవడంతో ఖరీఫ్ సీజన్ వెనక్కి వెళ్తుంది. 2లో..



## సుల్తానాబాద్‌లో

# అమానుష ఘటన

- ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం, ఆపై హత్య
- పోలీసుల అదుపులో నిందితుడు 2 లో..

**సూర్య - సుల్తానాబాద్**



## ధరణి, ప్రజావాణి దరఖాస్తులపై

# సత్వరమే చర్యలు తీసుకోవాలి

**- సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్**





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాల్లో ధరణి, ప్రజావాణి కార్యక్రమాల ద్వారా వచ్చే ఫిర్యాదులు దరఖాస్తులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, భూముల మార్కెట్ విలువలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)

# మావోయిస్టు దంపతుల లొంగుబాటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయిన ఇద్దరు మావోయిస్టు దంపతులు వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు వరంగల్ ఇన్చార్జి కమిషనర్ అభిషేక్ (మిగతా 2లో)



## నాగయ్యపల్లిలో పాఠశాల

# మరమ్మతులు మరచిన అధికారులు

- శిథిలావస్థలో నాగయ్యపల్లి ప్రాథమిక పాఠశాల
- కలెక్టర్ ఆదేశాలను ఖాతరు చేయని అధికారులు
- భయాందోళనలో విద్యార్థులు.. విద్యార్థుల తల్లిదండ్రులు..!!

**సూర్య,వేములవాడ రూరల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూలర్ మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల గత కొన్ని సంవత్సరాల నుండి శిథిలావస్థలో ఉండడం వల్ల ఆ పాఠశాలోకి పిల్లలు పోవడానికి భయపడి వెళ్లలేకపోతున్నారు. ఆ పాఠశాల భవనం ఏ క్షణంలో ఏ ఇటుక పడుతుందో... ఏ రాయిపడుతుందో అని బిక్కుబిక్కుమంటూ ఆ స్కూల్లోకి (మిగతా 2లో)





# వరుణ దేవా.. కరుణ రాదా..!

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ఏడాది ఖరీఫ్ సీజన్లో జూన్ 15 నుంచి ప్రారంభించింది ఈ ముందస్తు ప్రణాళిక వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వెనక్కి వెళ్తుంది అనడంలో సందేహం లేదు మరోవైపు జిల్లా అంతట గరిష్ట స్థాయిలో 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో రైతులను ఆందోళనకు గురిచేస్తుంది.

**వర్షం పై ఆధారంతో ఖరీఫ్.**

ఖరీఫ్ పంట అనగా వర్షం పై ఆధారపడి రైతులు పంటల సాగు చేస్తుంటారు.వాతావరణ శాఖ సమాచారంతో జిల్లాతో పాటు రాష్ట్రమంతట ఈ ఏడాది జూన్ మొదటి వారంలో విరివిగా వర్షాలు కురుస్తాయనడం, ఏప్రిల్ మే నెలలో కురిసిన అకాల వర్షాలకు అన్నదాతలు అధిక దిగుబడులు ఇచ్చే పేరు ఉన్న కంపెనీల పత్తి, మొక్కజొన్న, వరి విత్తనాలను నాటారు. ఇప్పటివరకు విత్తనాలు నాటని రైతులు వరుణ దేవుని కరుణ కోసం ఎదురు చూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 15 రోజులు గడిచిన వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.వర్షం కోసం రైతులు దుక్కులు దున్నుకొని దిక్కులు చూస్తున్నారు. విత్తనాలు నాటే సమయం కావడంతో ఇప్పటికే పలు రకాల విత్తనాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుకున్నారు. వర్షం కురిస్తే విత్తనాలు నాటేందుకు సన్నద్ధమయ్యారు గ్రామాల్లో రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో వరితో పాటు పత్తి, మొక్కజొన్న , పసుపు తదితర పంటలను సాగు చేయాలని రైతులు భావిస్తున్నారు. కొద్దిమంది రైతులు దుక్కులు దున్నుకొని విత్తనాలు చల్లుకున్నారు.విత్తనాలు చల్లుకున్న రైతులకు వరుణ దేవుడు ఆశని పాతంగా మారాడు.వేలకు వేలు పెట్టుబడి పెట్టి ఎరువులు విత్తనాలు చల్లి వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. వరుణదేవుడు కరుణించాలని రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తూ గ్రామ దేవతలకు పూజలు చేస్తున్నారు. ఇప్పటివరకు వర్షాలు పడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు పత్తి సాగు చేసే రైతులు ఇప్పటికే దుక్కులు దున్ని అచ్చు కొట్టి తొలకరి జల్లులు కురిసిన వెంటనే విత్తనాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

**ముందస్తు ప్రణాళిక వెనక్కి?**

రాష్ట్ర ప్రభుత్వం అకాల పరచాల నుంచి పంటలను రక్షించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ముందస్తు సాగు విధానాన్ని ప్రవేశపెట్టింది. వడగళ్ల వానలు అకాల వర్షాలు ఈదురు గాలులు నష్టం జరగకుండా ఇతర పంటల సాగును ముందుకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించింది అదేవిధంగా ఏ ప్రాంతాల్లో ఏ పంటలు ఎక్కువగా సాగవుతాయో వాటిని ముందస్తుగా సాగు చేసుకునేందుకు భూసారంపై సంబంధిత శాఖ అధికారులు సర్వే చేపట్టారు. విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంది దీంతో ముందస్తు పంటల కాలానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిన నైరుతి రుతుపవనాలు ఆలస్యంతో ప్రభుత్వ ప్రణాళిక వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడింది.

**గత ఏడాది ముందుగానే.**

గత ఏడాది ఈ సమయానికి తొలకరి పలకరించిన ఈ ఏడాది ఇంతవరకు వర్షాలు కురియకపోవడంతో పలు చెరువులు, కుంటల్లో కూడా నీళ్లు లేక బోసిపోయి కనిపిస్తున్నాయి. ప్రతి ఏటా జూన్ మాసం నుంచే వర్షాలు ప్రారంబ,మవుతాయి. జూలై, ఆగస్టు మాసాల్లో అత్యధికంగా వర్షాలు కురుస్తాయి జూన్లో కనీసం సాధారణ వర్షపాతం అయిన నమోదైతే చాలు రైతులు పంటలను వేస్తారు. భారీ వర్షాలు కురిసేనాటికి పెరిగిన పంటలు దెబ్బతినకుండా ఉంటాయి వర్షాలు ఆలస్యంగా కురిస్తే పంట దిగుబడులు తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఈ పరిస్థితుల్లో వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు ఏది ఏమైనా ఎప్పటిలాగే ప్రకృతి కరుణించాలని సమృద్ధిగా వర్షాలు కురవాలని రైతులు గంపెడాశలతో ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.

**వర్షాలు లేక పత్తి మొలకలు ఎండిపోతున్నాయి.**

**గోనే దేవేందర్ రైతు.**

అడపదడప కురిసిన వర్షాలకు పత్తి విత్తనాలను నాటాం వర్షాలు కురవకపోవడంతో మొలకెత్తిన పత్తి మొక్కలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే విత్తనాల కోసం వేలాది పెట్టుబడులు పెట్టాం. వర్షాలు రాకుంటే మొలకలు ఎండిపోయి మళ్లీ విత్తనాలు నాటే పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.



## ధరణి, ప్రజావాణి దరఖాస్తులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు, మెటేషన్ ల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, జిల్లాలోని అన్ని తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ కార్యాలయాల వారిగా ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయడంతో పాటు ప్రతిరోజు వచ్చే దరఖాస్తులను కలెక్టర్ లు సమీక్షించాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాయాల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్, గంగాధర లలో అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కొరకు ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టి త్వరగా ఫైల్లు డిస్పోజ్ చేసేలా చర్యలు చేపట్టడం జరుగంతుందని, ఎప్పటి పనులు అప్పుడే పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన మండలాలకు అదనపు సిబ్బందిని కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరి ష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. హుజురాబాద్, గంగాధర లలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు భవనం లేదా స్థలాన్ని గుర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషన్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టు దంపతుల లొంగుబాటు

(మొదటి పేజి తరువాయి)

మహంతి కరీంనగర్ కమిషనరేట్ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడిం చారు. మావోయిస్టు దంపతులు తిక్క సుష్మిత అలియాస్ చైతే మడకం దూల అలియాస్ దూల పోలీసుల ఎదుట లొంగి పోయా రన్నారు. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు సెంట్రల్ కమిటీ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంచార్జి వద్ద సుష్మిత సెంట్రల్ కమిటీ స్టాఫ్ గా, దూల ప్రొటెక్షన్ టీం మెంబర్ గా పనిచేశారు. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుదం పల్లి గ్రామానికి చెందిన తిక్క సుశ్మిత (27) ఇంటర్మీడియేట్ వరకు చదువుకుందని, తండ్రి తిక్క సుధాకర్ మావోయిస్టు సానుభూతిపరుడుగా పనిచేశాడన్నారు. అతన్ని చూసి ఆకర్షితురాలైన సుష్మిత తన చదువు అనంతరం 2016 సంవత్సరంలో ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరిందన్నారు.ఛత్తీస్ గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా, పరియా గ్రామానికి చెందిన మడకం దూల అలియాస్ దూల ఐదవ తరగతి వరకు చదువుకున్నాడన్నారు. తన అన్నయ్య అయినా ఐయేత 2008 సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడని, అతన్ని చూసి ఆకర్షితుడైన దూల 2015 వ సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ అయిన జోగి ప్రోత్సాహంతో సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరాడన్నారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడి 2020 మార్చి నెలలో 30 వ తేదీన వివాహం చేసుకున్నారు.రువాత వివిధ హెూదాల్లో పలు చోట్ల పనిచేశారన్నారు. మావోయిస్టు సిద్ధాం తాలపై నమ్మకం కోల్పోయి, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం గురించి తెలుసుకుని ఆకర్షితులైన మావోయిస్టు దంపతులు వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. వీరిరువురికి ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు నగదు రివార్డ్ వున్నదని 8 లక్షల రూపాయలు బ్యాంకు డీడీ రూపంలో వారికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాజిపేట ఏసీపీ తిరుమల్, హసనపర్తి ఇన్స్పెక్టర్ సురేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో అమానుష ఘటన

**సూర్య - సుల్తానాబాద్**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి లో అమానుష ఘటన చోటు చేసుకుంది. అభం శుభం తెలియని ఆరేళ్ళ పాపను వలస కార్మికుడు ఎత్తుకెళ్ళి అత్యాచారానికి పాల్పడి ఆపై గొంతునులిమి హత్య చేశాడు. పసిపాపను చెరిపి ప్రాణం తీసిన కామాంధుడిని ఉరితీయాలని స్థానికులు డిమాండ్ చేస్తు ఆందోళన దిగారు. పోలీసులు రంగంలోకి దిగి కామాంధుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఆసిఫాబాద్ జిల్లా దాహేగాం కు చెందిన సాహితి- మహేష్ దంపతులు నెలరోజుల క్రితం ఇద్దరు ఆడపిల్లలతో కలిసి కాట్నపల్లికి చేరుకుని రైస్ మిల్లులో పనిచేస్తున్నారు. అదే రైస్ మిల్లులో హామాలీ పనిచేసే భీహార్ కు చెందిన మజ్జి వినోద్ అనే వలస కార్మికుడు కన్ను ఆరేళ్ళ చిన్నారి పై పడింది. గురువారం రాత్రి రైస్ మిల్ బయట నిద్రపోతున్న చిన్నారిని ఎత్తుకెళ్లిన వినోద్ రైస్ మిల్లు సమీపంలోని చెట్ల పొదల్లో అత్యాచారానికి పాల్పడి గొంతునులిమి హత్య చేశాడు. తల్లిదండ్రులకు మేల్కొని చూసేసరికి పాప కనిపించకపోవడంతో ఆందోళనకు గురై అంతట వెతికారు. పాప ఆచూకి లభించకపోవడంతో రైస్ మిల్లులో ఉన్న సీసీ కెమెరాల పుటేజ్ ని పరిశీలించగా బలరాం పాపను ఎత్తుకెళ్ళిన విజువల్స్ రికార్డు అయ్యాయి. సిసి కెమెరా పుటేజ్ ఆదారంగా వినోద్ కోసం వెతకగా అప్పటికే పారిపోయాడు. ప్రాణం పోయిన పాపను చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు రంగం లోకి దిగి నిందితున్ని పట్టుకున్నారు. పసిపాపపై అఘాహిత్యానికి పాల్పడిన కామాంధుడిని ఎన్ కౌంటర్ చేయాలని తల్లిదండ్రులలో వారితో పాటు స్థానికులు డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. మహిళా సంఘాలతో పాటు ప్రజాసంఘాలు ఘటన స్థలానికి చేరుకుని కామాందుడిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. పరిస్తితి ఉద్రిక్తంగా మారడంతో పాప మృతదేహానికి పోస్ట్ మార్టమ్ కోసం పోలీసులు సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. హత్యకు గురైన చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులు, బంధువులు, పలువురు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు స్థానిక రాజీవ్ రహదారిపై ధర్నా చేశారు. రైస్ మిల్లు యాజమాన్యం దిగిరావాలని, నిందితున్ని తమకు అప్పజెప్పాలంటూ ధర్నాకు దిగారు. సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి తో పాటు సుల్తానాబాద్, శ్రీరాంపూర్, జూలపల్లి ఎస్సైలు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నాగయ్యపల్లి లో పాఠశాల మరమ్మతులు మరచిన అధికారులు

(మొదటి పేజి తరువాయి)

ఎవరు కూడా అడుగు పెట్టడం లేదు.ఏ క్షణాన ఏం జరుగుతుందో అని గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇతర పాఠశాలలకు పంపించడం జరుగుతుందని, ఈ విద్యాసంవత్సరమైనా ఆ పాఠశాలను ప్రభుత్వం పట్టించుకొని మరమ్మత్తులు చేసిన తర్వాతనే మా పిల్లలను మళ్ళీ పాఠశాలకి పంపిస్తామని పిల్లల తల్లిదండ్రులు అంటునా న్నరని, ప్రభుత్వం వెంటనే స్పందించి దానికి సంబంధించిన నిధులను విడుదల చేసి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్,అలాగే జిల్లా విద్యాధికారిని అలాగే స్థానిక ఎమ్మెల్యేను, స్థానిక నాయకులను, మండల విద్యాధికారిని గ్రామ ప్రజలందరం విద్యార్థుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నామని జిల్లా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షులు, జిల్లా మున్నూరుకాపు యూత్ అధ్యక్షులు చెట్టిపల్లి నరేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఈ 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు నుండే జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మరమ్మతులు చేపట్టాల్సిన పాఠశాలల జాబితా నివేదించి, పాఠశాలలు పునః ప్రారంభం కావడానికి ముందే కావాల్సిన మరమ్మతులు సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించినా, కలెక్టర్ ఆదేశాలు సైతం ఖాతరు చేయకుండా నాగయ్యపల్లి లోని ప్రభుత్వ పాఠశాల మరమ్మతులు సంబంధిత అధికారులు విస్మరించడం చాలా బాధాకరమని అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులను చేర్పించాలని ప్రభుత్వం ఓ వైపు చెబుతున్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న నాగయ్యపల్లి లోని పాటశాలకు వచ్చే విద్యార్థులెవరని ప్రశ్నించారు. యుద్ధప్రాతిపదికన సంబంధిత అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రాథమిక పాఠశాలను వినియోగంలోకి తెచ్చి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు దోహదపడాలని గ్రామప్రజల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వార్డు మెంబర్ల ఫోరం జిల్లాధ్యక్షులు, మున్నూరుకాపు యూత్ జిల్లాధ్యక్షులు చెట్టిపల్లి నరేష్ వెల్లడించారు.



## ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ పరిధిలో
# ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర త్రైమాసిక అవార్డుల ప్రదానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2023-24 ఆర్థిక సంవత్సరము 3వ, 4వ త్రైమాసికములో రీజియన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమము కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరములో నిర్వహించబడము జరిగినది. ఈ కార్యక్రమానికిడిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ పి. పురుషోత్తం గ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత ఆధ్వర్యములో నిర్వహించబడిని ఈ కార్యక్రమానికి శ్రీ సి. వినోద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పురుషోత్తం మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డ్రైవర్లతో ఇతర డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించబడము ద్వారా ప్రమాదాలు నివారించే అవకాశం వుంటుందని, ప్రతి త్రైమాసికములో ప్రశంసా పత్రం మరియు నగదు పురస్కారాల అందజేయడం వలన డ్రైవర్లకు ఉత్తేజం కలుగుతుంది. కావున ఈ కార్యక్రమము నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. వినోద్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జోన్ ఎంతో చరిత్ర ఉన్న జోన్ అని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో వుంటుందని అన్నారు.జోన్ కరీంనగర్ రీజియన్ ప్రథమ స్థానంలో వుంటుందని అన్నారు. ఇదంతా సిబ్బంది సిమిష్టి కృషి



ఫలితమే అని అన్నారు. మహాలక్ష్మి స్కీంతో ఆర్టీసీకి ఎంతో పేరు వచ్చిందని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జోన్కు ప్రతిరోజు 5.05 కోట్ల లక్షే లక్ష్యం టార్గెట్ కాగా జోన్ రోజుకు 5.14 కోట్లు ఆర్జించుచున్నదని. టార్గెట్ కన్నా ఇది 0.08 కోట్లు అధికము అని అన్నారు. రానున్న రోజులలో డీలక్స్ మరియు ఆపై సర్వీసులలో ఆదాయాన్ని పెంపొందించుకొనుటకు కృషి చేయాలని, ప్రతి డ్రైవర్ ఏకాగ్రతతో బస్ నడపాలని, సెల్ ఫోన్ వాడరాదని, ప్రయాణీకులను సురక్షితముగా గమ్య స్థానాలకు చేర్చే బాధ్యత డ్రైవర్లపై వుంది అన్నారు.అంతకు ముందు రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్వైజర్లకు ప్రగతి చక్ర అవార్డులు 2023-24 సంవత్సరం 3వ, 4వ త్రైమాసికానికి ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.ఈ అవార్డుల క్రింద శాలువా, ప్రశంసా పత్రంతో సన్మానించి నగదు పురస్కారం కూడా అందజేయడం జరిగింది. ఇందుకు గాను అవార్డు గ్రహీత లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అవార్డు గ్రహీతల వివరములు (3వ త్రైమాసికం ) వి. రాజన్న, డ్రైవర్, కరీంనగర్ - 2 డిపో, 624 లీటర్ల ఆయిల్ ఆదా చేశారు. టి. రమాదేవి, కండక్టర్, వేములవాడ డిపో, అత్యధిక ఇన్సెంటివ్ రూ.లు 4824 ఆర్జించారు. జి. సురేశ్, అద్దె బస్సు డ్రైవర్, జగిత్యాల డిపో, అత్యధిక ఇన్సెంటివ్ రూ.లు 4439 ఆర్జించారు.అవార్డు గ్రహీతల వివరములు ( 4వ త్రైమాసికం ) వి. రాజన్న, డ్రైవర్, కరీంనగర్ - 2 డిపో, 633 లీటర్ల ఆయిల్ ఆదా చేశారు. నర్సింహులు, కండక్టర్, వేములవాడ డిపో, అత్యధిక ఇన్సెంటివ్ రూ.లు 19023 ఆర్జించారు. కె. సుధాకర్, అద్దె బస్సు డ్రైవర్, వేములవాడ డిపో అత్యధిక ఇన్సెంటివ్ రూ.లు 24167 ఆర్జించారు.మొత్తం 60 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) కె. సత్యనారాయణ,డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్ ) ఎస్. భూపతి రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం. చంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ సి, హెచ్. వెంకటేశ్వర్లు, రీజియన్లోని అన్ని డిపోల మేనేజర్లు, అన్ని డిపోల ట్రాఫిక్, మెకానికల్ సూపర్వైజర్లు, సేఫ్టీ వార్డెన్స్, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్లు, వెల్ఫేర్ బోర్డు కమిటీ సభ్యులు, రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శిగా మహమ్మద్ సూఫీయన్ నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శిగా నగరానికి హౌసింగ్ బోర్డు డివిజన్ నెంబర్ 7 కు చెందిన మహమ్మద్ సూఫీయాన్ ను నియమించినట్లు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ కరీంనగర్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ ఉత్తర్వులు జారీ చేశారు.. కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా సుఫియన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్తనని యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం తన వంతు సాయి శక్తుల కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ , మానకొండూరు ఎమ్మెల్యే , జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ , జిల్లా యువజన అధ్యక్షులు పడాల రాహుల్ ,కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జ్ సయ్యద్ ఖాలిద్ అహ్మద్ కు,టిపిసిసి అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు , నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ,07 దివిజన్ కార్పొరేటర్ ఆకుల పద్మ - ప్రకాష్ యూత్ కాంగ్రెస్స్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహమ్మద్ అమీర్ ,అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అసత్య ప్రచారం చేస్తున్న వారిపై ఏసిపికి ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**



గత 10 రోజులుగా కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు లపై సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఏసిపి శ్రీనివాస్ జీ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం, ప్రణవ్ బాబుల పై అసత్య ప్రచారాలు చేస్తూ వారి ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మేకల తిరుపతి, కొలిపాక శంకర్, నేరేళ్ళ మహేందర్ గౌడ్, సందమల్ల బాబు, మిడిదొడ్డి రాజు, చల్లూరి రాహుల్, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, ఆలేటి సుశీల, పుల్ల రాధ, ఎండి. కరీమా, లక్ష్మీ, దుబాసి బాబు, కుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, సమ్మెట సంపత్, తాళ్ళపల్లి రమేష్, బండారి సదానందం, మోరె తిరుపతి, గంటా కిరణ్ రెడ్డి, గడ్డం రాఘవేంద్ర, కడారి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు నియంత్రించాలి

**- బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కాయితోజు బ్రహ్మాచారి**

**సూర్య కరీంనగర్ టౌన్**



జిల్లాలో కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులులో నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాయితోజు బ్రహ్మాచారి ఆందోళన వ్యక్తం చేశారు శుక్రవారం నగరం లో ని స్థానిక మంచిర్యాల చౌరస్తాలో సంఘ కార్యాలయంలో జిల్లా అదికార ప్రతినిధి పెంట శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కె జి నుండి పదవ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు యాభై వేల నుండి మొదలు కొని రెండు లక్షల రుపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయని, దుయ్యబట్టారు.ఫీజుల నియంత్రణ కమిటీ(%ూఖీ=జ%) సూచన మేరకు ఫీజులు ఉండాలన్నారు, పాఠశాలల్లో ఫీజు వివరాల పట్టిక అమలు చేయాలని,అనుమతి లేని పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి అని వాటి పై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు, కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. జిల్లా విద్యాశాఖ అలక్ష్యం చేసినట్లు అయితే తాము త్వరలో ఆందోళన బాట చేపడతామని సూచించారు.ఈ సమావేశంలో నాయకులు జిల్లా యాదవ సంఘం వ్యవస్థాపకులు మంచాల పోచన్న యాదవ్, నాగవెల్లి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ త్రాగునిటీ నల్ల కనెక్షన్స్ సర్వే ను అకాస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామం లొ మిషన్ భగీరథ త్రాగునిటీ నల్ల కనెక్షన్స్ సర్వే ను ఎం పి డి ఓ విజయ్ కుమార్ అకాస్మిక తనిఖీ చేసి సిబ్బంది వారికి పల సూచనలు ఇవ్వడం జరిగింది, సర్వే ను త్వరగా పూర్తి చేయాలాని తెలిపారు ఈ కార్యక్రమం లొ గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ ఇంటి ఇంటికి మిషన్ భగీరథ కనెక్షన్ వున్నద, లేదా, ఇంటి యజమానిని అడిగి ఆన్లైన్లో నమోదు చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమం లొ గ్రామ పంచాయతీ, సిబ్బంది కారోబార్ సురేష్,అంగన్వాడీ టీచర్స్ గుంటి అండాలు,సుభద్ర,mpw వర్కర్ శేఖర్,పద్మ, సి ఏ మంజుల, సుజాత,తదితరులు పాలుగోన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర

**సూర్య మానకొండూర్**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామంలోని ముదిరాజ్ కులస్థుల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా జరిగాయి. చివరి రోజు భక్తులు పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు ,బంధువులతో పండుగ వాతావరణం నెలకొంది. పిల్లా పాపలు పాడిపంటలు చల్లగా చూడమ్మా అంటూ నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు బైక శ్రీకాంత్, కుమారస్వామి, క్యాషియర్ మల్లయ్య, డైరెక్టర్లు అంజయ్య, రవి, రమేష్, సదయ్య, సంపత్ ,వీరస్వామి, రాజేందర్,మాజీ సర్పంచ్ బైక రాజమౌళి,గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ,నాయకులు పాల్గొన్నారు.

## లాసెట్ రాష్ట్రస్థాయిలో 1060వ ర్యాంక్ సాధించీన దాసరి కల్యాణి

**సూర్య మానకొండూరు**



మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన దాసరి కళ్యాణి ఇటీవల నిర్వహించిన లా సెట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 1060 ర్యాంకు సాధించారు.నాన్న దాసరి అంజయ్య (జర్నలిస్టు), అన్నయ్య ప్రశాంత్ ( పోలీస్ కానిస్టేబుల్) వారి ప్రోత్సాహంతో ఎలాంటి కోచింగ్ లేకుండా రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం కల్యాణికి చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ మోడల్ స్కూల్ లో పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పోచంపల్లి లోని ఆదర్శ పాఠశాల/ కళాశాల యందు పూర్తి అయిన వెంటనే న్యాయ శాస్త్రం పట్ల మక్కువతో లాసెట్ రాయడం జరిగిందన్నారు. ర్యాంకు సాధించినందుకు కల్యాణికి గ్రామస్తులు, కళాశాల యాజమాన్యం తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బీజేపీ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన బండి సంజయ్ ను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ మండల అధ్యక్షులు శుక్రవారం ఢిల్లీ లో కలిసారు. కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకే అందించి శాలువాలతో ఆయనకు సన్మానం చేసారు.అనంతరం మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.కరీంనగర్ కౌన్సిలర్ గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ప్రజల మద్దతుతో కరీంనగర్ ఎంపీ గా గెలిచిన సంజయ్ కు కేంద్ర మంత్రి స్థాయిని కల్పించిన బీజేపీ కి ప్రజలు జేజేలు పలుకుతున్నారని వివిధ మండలాలకు సంబందించిన బీజేపీ అధ్యక్షులు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్,హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సైదపూర్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,తిమ్మాపూర్ మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి,మనకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఇల్లంధకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి,అక్కతి వాసు, ఎగ్గేటి హరీష్,శ్రవణ్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను సన్మానించిన మస్జీద్ కమిటీ అధ్యక్షులు

**సూర్య వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల నియామకమైన మొహమ్మద్ సజ్జద్‌ను శుక్రవారం వీణవంక మండలంలోని చల్లూరు గ్రామ మైనార్టీ సోదరులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు ముఖ్యంగా మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుంది అనడంలో నిదర్శనం సజ్జద్ అని, భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది మైనారిటీలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖుబా మస్జీద్, సదర్ సాహబ్, ఎండి. ఖమ్రొద్దీన్, జామా మస్జీద్, సదర్ సాహబ్, ఎండి. జాఫర్ సాహెబ్, ఇమామ్లు ముఫ్తి జుబెయిర్ అన్సారి, మౌశీన్ ఆలం, మునిరుద్దీన్, ముస్తాక్ అహ్మద్, మస్జీద్ కమిటీ సభ్యులు ముస్తాక్, నకియుద్దీన్, జీలానీ, ఫకీర్ పాషా, సోహెల్, రషీద్ బాబా, జావీద్, దౌలత్, రఫీక్, తౌసిఫ్, ఫెరోస్, షాబుద్దీన్, సైదుల్లా, మథిన్, ఆఖిల్ పాషా, నిస్సార్, జమీల్, మౌసీన్, ఆజం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి నచ్చితే సక్రమం లేదంటే అక్రమం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**సూర్య జగిత్యాల**

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి నచ్చితే సక్రమం నచ్చకుంటే అక్రమం అని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషాను ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయంలో కలిసి పట్టణంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల పట్టణములో 4 వార్డులో అక్రమ నిర్మాణములపై ఎమ్మెల్సీ టి . జీవన్ రెడ్డి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాధు చేశారని, అయితే జగిత్యాల పట్టణములో అనేక వార్డులలో ఇంకనూ ఎన్నో అక్రమ నిర్మాణములు న్నాయన్నారు. అసలు అనుమతులు పొందకుండా నిర్మించినవి, అనుమతి పొందిననూ మంజూరికి విరుద్ధంగా నిర్మాణములు చేపట్టినవి ఉన్నాయన్నారు. అనుమతిలో మంజూరీ లేని



నిర్మాణములు చేపట్టినవి, జోన్ల మంజూరీ కి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణములు అనగా, బట్టి వాడలో పాటశాల జోన్, శంకులపల్లి విజయపురిలో గృహ నిర్మాణములకు అనుమతులు ఇవ్వబడినవి ఉన్నాయన్నారు. పొన్నాల గార్డెన్స్ వారికి జోన్ నియమాలకు విరుద్దముగా అనుమతి ఇవ్వబడినవి. హాస్పిటల్ జోన్ 7 వ వార్డు లో కూడా అనుమతులు ఇవ్వకుండా నిర్మాణములు చేపట్టబడినవి. వీరంధరికీ ఏ విదంగా ఇండ్ల నెంబర్లు కేటాయించినారో తెలుపగలరని ప్రశ్నించారు. గృహ అవసరాలకు పేరిట అనుమతులు పొంది వాణిజ్య సముదాయములు గా మార్చినవి, సెట్ బ్యాక్ లేకుండా, 30 ఫీట్ల రోడ్డు వెడల్పు పాటించకుండా చేపట్టినవి ఉన్నాయన్నారు. బై పాస్ రోడ్డు పై కొత్త బస్ స్టాండ్ దగ్గర మోతే, ధరూరు గ్రామ పంచాయతీల నుండి అనుమతి తీసుకొని మునిసిపాలిటీలో విలీనము కాకముందే హౌస్ నెంబర్ లు ఇవ్వడము జరిగినదన్నారు. టి. జీవన్‌రెడ్డి ప్రతీకార చర్యలతో ఇచ్చిన కాంప్లయింట్లు ను ఖండిస్తున్నాము అన్నారు.మాజీ లైబ్రరీ డైరెక్టర్,పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మధ్యతరగతి యువకుడు ఇల్లు నిర్మించుకుంటే జీవన్ రెడ్డి ఓర్వలేక కలెక్టర్ కి పిర్యాదు చేయడం వారికి,మున్సిపల్ నుండి నోటీస్ రావడం చాలా బాధాకరం, ఆశ్చర్యకరం గా ఉంది అన్నారు.జగిత్యాల పట్టణం లో 2006 నుండి నేడు 2024 ఎంపి ఎన్నికల్లో సైతం జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డి నీ తిరస్కరించారు అని గుర్తుచేశారు.

## కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**- యూత్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ ప్రవీణ్..**

**సూర్య మెట్‌పల్లి:-**



గత ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ కోసం కష్టపడ్డ వారికి మాత్రమే కోరుట్ల నియోజకవర్గం లో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి గత పది సంవత్సరాలుగా పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ అధికారం కోసం కృషి చేసిన వారికి మాత్రమే ప్రభుత్వం చేపట్టే నామినేటెడ్ పదవులను ఇవ్వాలని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వలాభం కోసం పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇవ్వకూడదని అన్నారు. ఇప్పటికే పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం తో సీనియర్ లకు అన్యాయం జరుగుతుందని. పార్టీ కోసం కష్టపడ్డ వారికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలని అన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**సూర్య జగిత్యాల**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల మేయో హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి. ఉపేందర్ మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడ్డ వారికి, వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం ఎంతో అవసరం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ సామా జిక బాధ్యతగా రక్తాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇవ్వాలని తెలియజేశారు. భారత ప్రభుత్వం కూడా రక్తదాన ఆవశ్యకతను గురించి తెలియజేస్తూ జీవన్ దాన్ రక్తదాన్ అని అన్నారు. సక్ష్యం జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్ మాట్లాడుతూ సక్షం హీమోఫిలియా, సికిల్ సెల్ వ్యాధి తలసేమియాతో బాధపడుతున్న రోగులకు నిరంతరం రక్తదానం చేయడం, ఉచిత రక్తాన్ని అందించడం కుటుంబానికి సహాయం చేయడం ద్వారా వారి సాధికారత కోసం పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య, సక్ష్యం జిల్లా కార్యదర్శి కూర్మాచలం రఘునందన్, బోయినపల్లి ప్రసాదరావు, వద్లకొండ రవీందర్, పాల్తెపు శంకర్, కొలిచాల రవీందర్ , చాకుంట వేణుమాధవరావు, లక్ష్మణ్ రావు,జొన్నల పూర్ణచందర్, చిత్తారి మధుకర్, కస్తూరి వెంకటరమణ, కస్తూరి శ్రీధర్, సిరిపురం శ్రీనివాస్, రామకృష్ణ,వాల్మీకి ఆంజనేయులు, కందుకూరి రాజేశ్వరరావు, బుధవారపు శ్రీహరి, పెండం గంగాధర్, చలపతి, వోల్లపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రక్తదాతకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి:-**



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సం దర్భంగా పట్టణానికి చెందిన రక్త దాత ఎనుగందుల ఉదయ్ కుమార్ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ సభ్యులు ఉత్తమ రక్తదాత గా గుర్తించి ఘనంగా సన్మానించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరు పాక్షి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు ఉత్తమ రక్తదతగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఏనుగందుల ఉదయ్ కుమార్ తన మిత్ర బృందం తో ఒక సమూహంగా ఏర్పడి ప్రజలకు ఉపయోగపడేలా ఏదైనా మంచి చెయ్యాలని ఉద్దేశ్యంతో రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించు కున్నారు. అనుకున్నట్లుగానే మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, ఆర్మూర్, నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వంటి నగరాలలో సమయంతో సంబంధం లేకుండా ఏ సమయంలో అయిన రక్తం అవసరం అని సమాచారం తెలియగానే తన మిత్రులతో ఒకరి నుండి మరొకరికి సమాచారం చేరవేసుకొని అనుకున్న సమయంలో రక్తదాతలను పంపి రక్తాన్ని అందించడం జరుగుతుంది. ఇప్పటివరకు రాష్ట్ర స్థాయిలో 3000 మందికి పైగా రక్తన్నీ అందించి ప్రాణధాతగా నిలవడంతో. ఆయన సేవలని గుర్తించి ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సన్మానించి ప్రశంశ పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, డి ఎం అండ్ హెచ్ ఓ ఇంచార్జ్ సమీఉద్దీన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా?? శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా?? ప్రవీణ్, పోషక ఆహార నిపుణులు రిచా శ్రీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ మంచాల కృష్ణ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, జిల్లా ఉత్తమ రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసిన బిజెపి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు

**సూర్య - కథలాపూర్**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని భాజపా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి కలిశారు. మొదటి సారిగా మంత్రి పదవి చేపట్టిన మంత్రి సంజయ్ ని శుక్రవారం డిల్లీ లోని తన అధికార నివాసంలో కలిసి పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అయన వెంట మండల బిజెపి సీనియర్ నాయకుడు వేద్మల వినోద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాలిన స్థితిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రం లోని రోళ్ల వాగు సమీపంలో శుక్రవారం సగం కాలిన స్థితిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయ్యింది. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. అయితే మృతదేహం సగానికి పైగా కాలిపోయి ఉండగా గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి మృతదేహాన్ని కాల్చి ఉంటారా లేదా ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడి ఉంటారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## చిన్నారికి అక్షరాబ్యాసం చేపించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల లో అంగన్వాడి బడిబాట కార్య క్రమములో శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డి శుక్రవారం పాల్గొని అంగన్వాడి కేంద్రములలో క్రొత్తగా నమోదు అయిన పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి కేంద్రములో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.శారద, డి.లక్ష్మి అంగన్వాడి టీచర్లు. ప్రజాప్రతినిధులు పిల్లల తలి దండ్రులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన సురభి నవీన్

**సూర్య- కోరుట్ల**



మోదీ కేంద్ర క్యాబినెట్లో హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరుట్ల నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్ కుమార్ ఢిల్లీలోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని అన్నారు.

## గ్యాస్ సిలిండర్ లను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**సూర్య ధర్మపురి:**



మండల కేంద్రంలోని హెూటల్ ల ను రెవెన్యూ అధికారులు శుక్ర వా రం తనిఖీ చేసి సబ్సీడీ పై గృహ అవసరాలకు ఇచ్చే సిలిండర్ లను వాణ ిజ్యపరమైన అవసరాలకు వినియోగిస్తున్న 14 గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. ధర్మపురి ఆర్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు హెూటల్ లను అధికారులు తనిఖీ చేశారు. గృహావసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను వాణిజ్య పరమైన అవసరాలకు వినియెరీగించడం నేర మన్నారు. వాణిజ్య అవసరాలకు ప్రత్యేకమైన సబ్సీడీ లేని సిలిండర్ లను గ్యా స్ ఏజెన్సీల నుండి తీసుకొని వాడుకోవాలని హెూటల్ నిర్వాహకులకు సూచి ంచారు. హెూటల్ యజమానులపై 6ఏ కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో మల్యాల, ధర్మపురి గిర్దావర్లు, ఇండియన్ గ్యాస్ సిబ్బ ంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న మున్నా.

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, రక్తదాత మహమ్మద్ ముస్తాఖ్ హైమద్ మున్నా చేస్తున్న సేవ కార్యక్రమలను గుర్తించి ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రెడ్ క్రాస్ సంస్థ వారు మున్నా ని ఘనంగా సన్మానించి, ప్రశంశ పత్రాన్ని అందించారు. మున్నా గత కొన్ని సంవత్సరాలుగా ఆపద సమయంలో రక్తదాతగా ముందుకు వస్తూ,ఇతరుల చేత రక్తదానం చేపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.కాగా మున్నా యొక్క సేవలను గుర్తించిన రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ వారు ప్రశంస పత్రాన్ని,అవార్డు ను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారి సమీఉద్దీన్,డిప్యూటీ వైద్యాధికారి డా?? శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా?? ప్రవీణ్,పోషక ఆహార నిపుణులు రిచా శ్రీ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ,రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ మంచాల కృష్ణ పాల్గొన్నారు.





సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 15 జూన్ 2024




# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- పాఠశాలలోని గ్రంథాలయానికి 10 వేల రూపాయల విరాళం ప్రకటన
- అమర్ నగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు
- పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**సూర్య-పెద్దపల్లి టౌన్**

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రజలంతా తమ పిల్లలను నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లిలోని అమర్ నగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్లు పంపిణీ చేశారు. పాఠశాలకు విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యేకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. పాఠశాలను ఆసాంతం పరిశీలించిన ఎమ్మెల్యే అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్మించిన రీడింగ్ కార్నర్ రూమ్ ను, తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానెల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసేందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలల్లో నమోదు అయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారని, గతంలో నిర్వీర్యమైన ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం 1100 కోట్ల ఖర్చుచేసి పునరుద్ధరించి, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని వసతులు విద్యార్థులకు కల్పించామని అన్నారు. ప్రస్తుతం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో 150 మంది విద్యార్థులు చదువుతున్నారని, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని, అనవసరంగా ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపి డబ్బు వృధా చేసుకోవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాలలో వచ్చే చిన్న, చిన్న సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఆ సమస్యల సత్వర పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పాఠశాలలో ఉన్న గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంథాలయంలో మంచి పుస్తకాలు కొనుగోలు చేసి విద్యార్థుల కోసం అందించేందుకు పదివేల రూపాయలను సొంత నిధుల నుంచి విరాళం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలచే అక్షరాభ్యాసం ఎమ్మెల్యే చేయించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రెడ్డి డి.మాధవి, మండల విద్యాశాఖ అధికారి సురేందర్, ప్రధానోపాధ్యాయులు మంజులత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపిఓ జడ్పీటీసీ బండారు రామ్మూర్తి,ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత మంచినీటి కల్పన కోసమే వాటర్ ప్లాంట్ ఏర్పాటు

- కోర్టేవ సీడ్ కంపెనీ ప్రతినిధి ఆర్ కే రెడ్డి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




గ్రామస్తులు సురక్షిత మంచి నీరు తాగాలనే ఉద్దేశంతో కోర్టేవ సీడ్స్ ఆధ్వర్యంలో గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని ఆ కంపెనీ ప్రతినిధి ఆర్ కె రెడ్డి అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో కోర్టేవ అగ్రి సైన్స్ సీడ్స్ ఆధ్వర్యంలో రూ 10 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ ను కోర్టేవ సీడ్స్ ప్రతినిధి ఆర్ కె రెడ్డి, మేనేజర్ అనంతరావు హాజరై వాటర్ ప్లాంట్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన కోర్టేవ సీడ్స్ కంపెనీ ప్రతినిధులకు ఆర్గనైజర్ వడ్లూరి సాగర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్ ప్రారంభించి ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కంపెనీ ప్రతినిధులను ప్రజా ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కోర్టేవ సీడ్స్ కంపెనీ ప్రతినిధి ఆర్ కె రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో కంపెనీ తరఫున వాటర్ ప్లాంట్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కంపెనీకి వెన్నుదన్నుగ ఉంటున్న గ్రామస్తులకు సహాయం చేయాలన్న ఉద్దేశంతో కోర్టేవ సీడ్స్ ఆధ్వర్యంలో రూ 10 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. వాటర్ ప్లాంట్ ను గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. కంపెనీకి ప్రోత్సాహం అందిస్తున్న రైతులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోర్టేవ సీడ్స్ కంపెనీ ప్రతినిధి ఆర్ కె రెడ్డి, మేనేజర్ అనంతరావు,సేఫ్టీ మేనేజర్ జీవన్, ఆర్గనైజర్ వడ్లూరి సాగర్, ఎంపీటీసీ జెట్టి దేవయ్య ,మాజీ సర్పంచ్ మర్రి సంగీత మహేందర్, జిన్న రామచంద్రం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అట్ల రాజు, బుద్ధి రెడ్డి పాపిరెడ్డి, జక్కె రవీందర్, జిల్లా మేనేజర్ జ్ఞాన ప్రకాష్, మంజునాథ్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నల్లాల పరిశీలన

- ఎంపీడీఓ లలిత

**సూర్య ముత్తారం**



మిషన్ భగీరథ నల్లాలను పరిశీలించిన ముత్తారం మండల ఎంపీడీవో లలిత. ముత్తారం మండలంలోని ఇప్పలపల్లి, సీతంపేట, ఖమ్మంపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీఓ లలిత, ఎంపీఓ వేణుమాధవ్ తో కలిసి మిషన్ భగీరథ నల్లాలను పరిశీలన చేశారు. తాగునీటికి ఎలాంటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 32 మంది రక్తదాతలు రక్తదానం

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించు కొని జిల్లాలో మూడు చోట్ల ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో 32 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రపంచ రక్తదాతల దినోత్సవంను పురస్కరించుకొని ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పెద్దపెల్లి వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం సింగరేణి ఆసుపత్రి నందు మూడు చోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పెద్దపల్లి నందు 15 మంది , రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు 12 మంది , సింగరేణి ఆసుపత్రి యందు 5 మంది రక్తదానం చేశారని డిఎంహెచ్ఓ తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, ఒకరు రక్తదానం చేయడం ద్వారా మరోకరి ప్రాణాలను కాపాడవచ్చని, ఇది ప్రాణ దానంతో సమానమని,అందుకే యువకులు, విద్యార్థులు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి (ఎన్.టి.ఇ.పి.), డాక్టర్ కె. వి. సుధాకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సోసైటి తరుపున వీరగోని శ్రీనివాస్, డి.వి.వి.ఎస్.మూర్తి , జనరల్ ఆసుపత్రి- రామగుండం నందు ఐ.ఆర్.ఎస్. ప్రతినిధి వల్లు అంజన్ కుమార్, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి సంపత్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్‌లో కార్గో సేవలు ప్రారంభం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ పరిసర ప్రాంత ప్రజలకు టిజిఎస్ఆర్టిసి కరీంనగర్ రీజియన్ పరిధిలో కాల్వ శ్రీరాంపూర్ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో కార్గో లాజిస్టిక్ కేంద్రాన్ని కరీంనగర్ లాజిస్టిక్ మేనేజర్ సదాశివ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎల్ చంద్రమౌళి, ఏజెంట్ రఘు, కోలేటి అశోక్, మునిందర్, వేణు మల్లిక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కార్గో సేవల్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగిం చుకోవాలన్నారు. వివరాలకు ఏజెంట్ రఘు సెల్ నెంబర్ 398207791, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్రమౌళి సెల్ నెంబర్ 9154298559 లలో సంప్రదించాలని సూచించారు.

## బేగంపేటలో 900 లీటర్ల గుడుంబా ధ్వంసం

-దాడి నిర్వహించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో గుడుంబా బట్టి లపై శుక్రవారం రామగుండం కమిషనరేట్ ఏరియా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రామగుండం కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశాలతో సీఐ రమేష్ బాబు, ఎస్సై కటికే రవి ప్రసాద్, రాజేష్ ఆధ్వర్యంలో 900 లీటర్ల గుడుంబా బట్టీలను ధ్వంసం చేశారు. నమ్మదగిన సమాచారంతో బేగంపేట క్రషర్ ఏరియాల గుట్టలలో గుడుంబా బట్టి లను ఏర్పాటు చేశారని సమాచారం పోలీసులకు అందింది. ఈ బట్టీలను ధ్వంసం చేసి గుడుంబాను పారబోశారు. పోలీసులను చూసి నిర్వాహకులు పారిపోయారు. ఈ దాడులతో టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ సంగం రాజేందర్, శ్రీనివాస్, మల్లేష్, మహేందర్, శేఖర్ లు పాల్గొన్నారు.

## తాటి వనం దగ్ధం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

- ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసిన మంథని గౌడ సంఘం సభ్యులు

**సూర్య మంథని**



మంథని మండలంలోని వేంపాడు గ్రామంలో తాటి చెట్లను దగ్ధం చేసిన వారిపై చర్య తీసుకోవాలని మంథని గౌడ సంఘం సభ్యులు ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేశారు. మంథని మండలంలోని వేంపాడు గ్రామం సమీపంలో మంథని గౌడ సంఘం సొసైటీ పరిధిలోని తాటి చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు 50 కి పైగా తాటి చెట్లను కాల్చి, దగ్ధం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంటూ, తాటి చెట్లు ఎక్కి బ్రతికిడుస్తూ, జీవనోపాధి చేసుకుంటున్న గౌడ కులస్తులకు తీవ్ర నష్టం జరిగిందని, ఈ తాటి వనాన్ని దగ్ధం చేసిన వారిపై చట్టరీత్యా తక్షణమే చర్యలు తీసుకొని గౌడ కులస్తులకు న్యాయం చేయాలని వారు మంథని ఎక్సైజ్ సిఐ కి విజ్ఞప్తి చేశారు. వీరిలో మంథని గౌడ సంఘం అధ్యక్షులు మాచిడి సత్యనారాయణ గౌడ్, గౌడ సంఘం నాయకులు మాచిడి రవితేజ గౌడ్, తాటి సమ్మయ్య గౌడ్( టీ సాబ్), పొన్నం చంద్రయ్య గౌడ్, మాచిడి లింగయ్య గౌడ్, శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా అత్యధిక రక్తదానం చేసిన అవార్డు అందుకున్న మంథని వాసి

**సూర్య మంథని**

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఈరోజు జూన్ 14 వ తేదీన హైదారాబాద్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ చే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జరిగే అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా పెద్దపల్లి జిల్లా నుండి మంథని బోయిన్ పేట్ కు చెందిన పోతరవేని క్రాంతి కుమార్ కు 48 సార్లు రక్తదానం మరియు 6 సార్లు ప్లేట్ లెట్స్ దానం చేసినందుకు హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు ను అందుకున్నారు.

ఈ సందర్భంగా క్రాంతి కుమార్ తనకు అవార్డు పొందడానికి ప్రోత్సహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ గారికి వైస్ చైర్మన్ తూమ్ రవీందర్, ఎం.సి మెంబర్ మేడగొని వెంకటేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



# దేశంలోనే ఆదర్శం చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం

-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి ఐఓసీఎల్ కన్స్యూమర్ పంపును కేంద్ర ప్రభుత్వ సహకారంతో రిటైల్ అవుట్లెట్ గా మార్చిన నేపథ్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా శుక్రవారం పున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు స్వల్పకాలిక రుణాలు,దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు, పురుగుమందులు, విత్తనాల సరఫరా వంటి పలు రకాల సేవలను రైతులకు అందిస్తూ రాష్ట్రంలో, దేశంలో ఉత్తమ సంఘంగా పేరు ప్రఖ్యాతలు రావడం అభినందనీయం అన్నారు. సంఘం అభివృద్ధికి కృషిచేసిన అధ్యక్షులు పాలకవర్గము , సిబ్బంది సభ్యులను ప్రశంసించారు. సంఘం అభివృద్ధి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ పంపు కన్స్యూమర్ పంపు నుండి రిటైల్ అవుట్లెట్ పంపుగా మారినందున సభ్యులకు 24 గంటలు పెట్రోలు, డీజిల్ అందుబాటులో ఉంటుందని అందరూ మన పెట్రోల్ పంపు లోనే పెట్రోలు, డీజిల్ వినియోగించుకొని సంఘ అభివృద్ధికి కృషి చేయగలరని విజ్ఞప్తి చేశారు. క్రిబ్కో స్టేట్ మేనేజర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ సంఘాన్ని క్రిబ్కో కంపనీ దత్తత తీసుకొని సంఘ సభ్యుల ఉపయోగార్ధం రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నామని తెలిపారు. ఇఫ్కో కంపెనీ జిల్లా మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ చొప్పదండి సహకార సంఘానికి 15 లక్షల విలువగల డ్రోను, బ్యాటరీ ఆటో జనరేటర్ లను రైతులు తమ పంట పొలాలకు పురుగుమందులు ఎరువులు పిచికారి చేయుటకు ఉచితంగా అందజేశామని తెలిపారు. రైతులు ఇస్కో కంపెనీ వారి నానో యూరియా, నానో డీఏపీ లను వాడి సగం పెట్టుబడిని తగ్గించుకోవాలని తెలిపారు. జిల్లా సహకార అధికారి రామానుజా చారి మాట్లాడుతూ రైతులు కేవలం వరి పండించడమే కాకుం డా ఇతర పంటలైన పల్లి, కందులు ,పెసర్లు,నువ్వులు, మొక్కజొన్న ఉద్యాన పంటలు, కూరగాయల సాగు వంటివి చేయడం ద్వారా రైతులు మరింత ఆర్థికంగా ఎదుగుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.కెడీసీసీబీ సీఈఓ ఎన్. సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులకు కావలసిన పంట రుణాలు,దీర్ఘకాలిక రుణాలకు గాను కోటి రూపాయల రుణాన్ని చొప్పనండి సంఘానికి మంజూరు చేయడం జరిగిందని రైతులు తమకు కావలసిన పంట రుణాలను సంఘం ద్వారా తీసుకోగలరని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవీందర్,మాజీ సంఘ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి ,నాంపల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి ,దుర్గం పద్మ, గుర్రం సునంద , మంగళారపు మల్లారెడ్డి, కోస్న తిరుపతిరెడ్డి , సత్తు నరసయ్య, బండారి కొమురయ్య, రేవెల్లి బాలయ్య సంఘ సభ్యులు ,రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**సూర్య, హుజురాబాద్**

శనివారం హుజురాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్ కో డిఈ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సదస్సు సబ్ స్టేషన్ ఆవరణలో జరుగునని, విద్యుత్ వినియోగదారులకున్న వివిధ రకాల సమస్యలను దరఖాస్తు చేసుకోవాలని, వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని వినతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వం చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలు వెంటనే పూర్తీ చేయాలని బీజేపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్ పనులు గత ప్రభుత్వం హయంలో రెండు సంవత్సరాల క్రితం మొదలు పెట్టి మధ్యలోనే నిలిపి వేయడం వలన పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు.బారీ వెహికిల్స్ వెళ్లలేక బండ్లపై వెళ్లేవారికి చాలా ఇబ్బందిగా మారి ప్రమాదాలు జరగుతున్నాయన్నారు. వెంటనే సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోతే రానున్న రోజుల్లో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, అనుమాండ్ల రాజశేఖర్, తాడురి శివకృష్ణ, వడ్లూరి సుధాకర్, జిట్ట కుమార్, గుండేటి శివ, స్వర్గం కళ్యాణ్, కొత్త అఖిల్, పొన్నాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో గల ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి కొలుపు ఉత్సవాలు శనివారం నుంచి నిర్వహించడం జరుగుతుందని ముదిరాజుల కుల పెద్దలు నిర్వాహకులు పేర్కొన్నారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా గుడిని పూర్తిస్థాయిలో ముస్తాబు చేశారు. శనివారం పాలపోరకవేయడం 16 తేదీన ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు పోచమ్మ బోనాలు అలాగే 17వ తేదీ 18వ తేదీ జోగు తిరగడం 19వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పెద్దమ్మ బోనాలు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. 20వ తేదీన ఉదయం 8 గంటలకు బలి కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కొలుపు ఉత్సవాలకు భారీ ఎత్తున ఏర్పాట్లను చేశారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

-ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఎంపీడీఓ శైలజ రాణి, డాక్టర్ ప్రదీప్ లు హాజరయ్యారు. సీజనల్ వ్యాదులపై సమీక్షించారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వల్ల సాధారణ జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాబోయే వర్షాకాలానికి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టేలా కృషి చేయాలన్నారు. వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై డెంగీ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులను ఆదిలోనే అడ్డుకట్ట వేసేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఎక్కడైనా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడినట్లు సమాచారం వచ్చిన రంగంలోకి దిగి చికిత్స అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాల న్నారు. వ్యాధుల వ్యాప్తి కారకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈగలు, అపరిశుభ్రత, నిల్వ నీరు, మురుగునీరు, దోమకాటుతో అతిసార, కామె ర్లు, టైఫాయిడ్, మలేరియా, కలరా డెంగీ తదితర వ్యాధులు ప్రబలే అవకాశా లున్నాయని వీటిపై ప్రజలను అప్రమత్తం చేయలన్నారు. గ్రామాల్లో వ్యర్థపు నీరు వీధుల్లోకి విడిచిపెట్టకుండా ఇంకుడుగుంతలుతవ్వుకోవడం మంచిదన్నారు.

## మడిపెల్లి మల్లేష్ సేవా నిరతి

**సూర్య-గోదావరిఖని**



సేవ చేయాలన్న లక్ష్యం.. సమాజానికి ఏదైనా చేయాలన్న తపన కలిగిన మడిపెల్లి మల్లేష్ సేవ నిరతికి ప్రతి ఒక్కరూ ఆయనను అభినందిస్తూ ప్రశంసలతో ముంచేత్తారు. వివరాల్లోకి వెళితే రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ ముబారక్ నగర్ కు చెందిన చాంద్ బి అనే 70 సంవత్సరాల వృద్ధురాలు చిన్న పూరి గుడిసె మీద ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని జీవనం సాగిస్తోంది. ఈ విషయాన్ని గోదావరి ఖనికి చెందిన ఉప్పల్ల శ్రీధర్ ద్వారా చంద్ బీ అమ్మ పరిస్థితిని తెలుసుకున్న సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ వెంటనే ఆమె నివసిస్తున్న గుడిసె పరిస్థితిని చూసి చెల్లించి పోయాడు. అక్కడ ఉన్న ఆ అమ్మ దీనస్థితిని చూసి 10 రోజుల్లో నూతన ఇల్లు నిర్మాణం చేసి ఇస్తానని ఇచ్చిన మాట ప్రకారం తన ఆత్మీయులు శ్రీ సీత రామ సేవా సమితి సభ్యుల సహకారం నూతన ఇంటిని మడిపెల్లి మల్లేష్ నిర్మించాడు. ఆ వృద్ధురాలుకు ఇంటిని నిర్మించడమే కాకుండా, ఆ ఇంటి గృహప్రవేశానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను ఆహ్వానించి శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా గృహప్రవేశం చేయించడంతో ఆ వృద్ధురాలి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కరోన మహమ్మారి విజృంభించిన సమయం నుండి మడిపెల్లి మల్లేష్ సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తూ పేద ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వాటికి పరిష్కార మార్గంచూపుతూవస్తున్నారని, మల్లేష్ సేవా నిరతికి అభినందనలు తెలిపారు.

## మంత్రి పొన్నంపై కౌశిక్ రెడ్డి నిరాధార ఆరోపణలు

**సూర్య, హుజురాబాద్**



మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బూడిద రవాణా పై నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ కు మంచి పేరు వస్తుంటే ఓర్వలేని టిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సింగరేణి నుండి ఖమ్మంకు తరలిపోతున్న ఫ్లైయాష్ బూడిదకు, లారీల ఓవర్ లోడ్ కు పొన్నం ప్రభాకర్ సంబంధం ఉందని అనడం హాస్యాస్పదమన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మచ్చలేని నాయకుడని అన్నారు. జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ బిసి నాయకులపై అవాకులు, చేవాకులు పేలితే సహించేది లేదని అన్నారు. రాబోయే కాలంలో పద్ధతి మార్చుకోకుంటే బహుజన బిడ్డలు నీకు తగిన సమాధానం చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దాసరి రామ్మూర్తి గౌడ్, గంప వెంకన్న, మోత్కూరి శ్రీనివాస్, కొలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నిరసన

- స్పందించని అధికారులు

**సూర్య, వీణవంక**



తనకు చెందిన భూమిని అధికారులు నిర్లక్ష్యంగా ఇతరులకు పట్టా చేసి మోసం చేశారని, నాలుగు సంవత్సరాలుగా తిరుగుతున్న అధికారులు న్యాయం చేయడం లేదని రైతు కర్నకంటి రవీందర్ రెడ్డి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి రాజిరెడ్డి పేరు మీద ఉన్న 16 గుంటల భూమి తనకు విరాసత్ చేయాలని దరఖాస్తు చేయగా తనకు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చారని, కానీ పాస్ బుక్ ఇవ్వలేదని అన్నారు. రికార్డులలో చూస్తే అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పేరు మీద మారి పాస్ బుక్ జారీ చేశారని తెలిపారు. 2021వ సంవత్సరం నుంచి అన్ని ఆధారాలతో తన భూమి తనకు చేయాలని విన్నవించుకుంటూ నాలుగు సంవత్సరాలుగా తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. శుక్రవారం రెవెన్యూ అధికారులను కలిస్తే కోర్టుకు వెళ్లాలని సూచిస్తున్నారని అన్నారు. గతంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా అధికారులు విచారణ సైతం చేశారని అన్నారు. తన భూమి అని అన్ని ఆధారాలు, పేపర్లు ఉన్నా అధికారులు చర్య తీసుకోవడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తన పేరుపై భూమిచేసి పాస్ బుక్ జారీ చేయాలని అన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బిజెపి నాయకులు

**సూర్య, హుజురాబాద్**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో హుజురాబాద్ పట్టణ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు అంకటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సింగాపూర్‌లో పిల్లలకు దుస్తుల పంపిణీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం పిల్లలకు ఉచి తంగా యూనిఫాంల పంపిణి జరిగిం ది. ఈ కార్యక్రమంలో సింగాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రముఖులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన 61 మంది కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ లబ్దిదారులకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తన క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ,ఎంపీపీ చిలుక రవీందర్,వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ జక్కని నరేందర్,ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, నిజానపురం చందు,పలువురు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యువ ఫౌండేషన్ అధ్వర్యంలో రక్త దాన అవగాహన ర్యాలీ

- ప్రజలను రక్తదానం దిశగా చైతన్య పరచటమే మా లక్ష్యం
- యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొడిశెల రాజశేఖర్

**సూర్య, వేములవాడ టౌన్**



ప్రపంచ రక్త దాతల దినోత్సవం జూన్ 14 ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణం లోని మొదటి బైపాస్ రోడ్డు లో యువ ఫౌండేషన్ అధ్వర్యంలో రక్తదాన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రమణా రావు హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రక్త దానానికి దాతలు ఉత్సహంగా, నిర్భయంగా ఎలాంటి అపోహలు లేకుండా స్వచ్ఛందంగా ముందుకు రావాలని, రక్తదానం పై అవగాహన కలిగి ఉండి, రక్త దానం చేయాలనే వారు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య ఉండి ఆరోగ్యంగా ఉన్న స్త్రీ/ పురుషులు ప్రతీ మూడు నెలల కు ఒక్కసారి రక్త దానం చేయవచ్చని, ఎలాంటి అపోహలు ఉన్నా వైద్యున్ని సంప్రదించి రక్తదానం చేయాలని, రక్తదానం వల్ల అనేక రకాల వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని, రక్తదానం వల్ల ఆరోగ్యం గా ఉండవచ్చని, రక్తానికి రక్తమే ప్రత్యామ్నాయం అని, ముఖ్యంగా యువత రక్త దానానికి ముందుకు వచ్చి ఆపద సమయంలో ఉన్నవారికి రక్త దానం చేసి ప్రాణ దాతలు గా నిలవాలని యువతను కోరారు. అనంతరం ప్రజల కు రక్త దానం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మార్నింగ్ క్రికెట్ క్లబ్ సభ్యులు, యువ ఫౌండేషన్ సభ్యులు, తదితర పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపులతో భారీ వర్షం

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఎండకు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైనా జనం ఒక్కసారి భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి జనాలు ఊపిరి పీల్చుకున్నారు.

## మల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం మల్ల రెడ్డి పేట ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్ర మం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ ఎంపీటీసీ రాజేందర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాతూరి రజిత ఉపాధ్యాయులు సతీష్ శివరామ కిరణ్ భార్గవి నరసింహారావు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ భద్రకాళి అమ్మవారి సేవలో ఆది


**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం వరంగల్ పర్యటనలో భాగంగా భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి శేషవస్త్రాన్ని కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు.

## బాల సాహితీవేత్త గరిపెల్లికి పురస్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కవి, బాలసాహితివేత్త గరిపెల్లి అశోక్ కు అమరవాది ఫౌండేషన్ ప్రధానం చేస్తున్న తొలి డాక్టర్ ఏ.సి. ఎం.ఎల్.ప్రసాద్ హైమావతి బాల సాహిత్య పురస్కారం అందుకోవడం అభినందనీయమని నేషనల్ బుక్ ట్రస్ట్ సదరన్ రీజనల్ ఆఫీసర్ డాక్టర్ పత్తిపాక మోహన్ అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి సమావేశ మందిరంలో జరిగిన సభలో అమరావతి ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని జే.చెన్నయ్య మణికొండ వేదకుమార్ చేతుల మీదుగా అందించి సత్కరించారు. కవి, బాల సాహితీవేత్త, బాలల కోసం వందలాది కార్యశాలలను నిర్వహించిన గరిపెల్లి అశోక్ నాలుగు దశాబ్దాలుగా సాహిత్య సేవ సృజనకు గాను సన్మాన పత్రంతోపాటు ఐదువేల నగదును అందించడం జరిగిందని సాహిత్య అకాడమీ కన్వీనర్ డాక్టర్ సి.మృణాళిని తెలిపారు. సిరిసిల్ల మానేరు రచయితల సంఘం అధ్యక్షులు టి.వి. నారాయణ, వెలగొండ రవి, ఆడెపు లక్ష్మణ్ గణేష్, వంశీ, అం కారపురవి, అనిత, శ్రీమతి, సౌమ్య, ధరణి, సుమనచక్రవర్తి, మార్కండేయులు అభినందనలు తెలిపారు.

## మూతపడిన పాఠశాల పునఃప్రారంభం

- జిల్లా విద్యాధికారి రమేష్ ప్రత్యేక చొరవతో....!
- మండల విద్యాధికారి : బూక్య బన్నాజీ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని కొడుముంజ గ్రామంలోని గత కొన్నేళ్లుగా మూతపడిన ప్రాథమిక పాఠశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో భాగంగా, జిల్లా విద్యాధికారి రమేష్ ప్రత్యేక చొరవతో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను శుక్రవారం మండల విద్యాధికారి బూక్య బాన్నాజీ అధ్వర్యంలో శుక్రవారం పాఠశాలను పునఃప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి శైలజ, మండల విద్యాధికారి భూక్య బన్నాజీ, పాఠశాల ఉపాధ్యాయులు, సి ఆర్ పి గుడిసె సంతోషి, అంగన్వాడి టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఘన సన్మానం

- భాజపా జిల్లా ప్రధానకార్యదర్శి : రేగుల మల్లిఖార్జున్

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధానకార్యదర్శి, వేములవాడ వార్డు కౌన్సిలర్ రేగుల మల్లిఖార్జున్ శుక్రవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఢిల్లీ లోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, వేములవాడ రాజన్న కండువా కప్పి, రాజన్న లడ్డూ ప్రసాదాన్ని అందజేసి కేంద్రమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లి ఖార్జున్ మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారం భించి, కేంద్ర మంత్రి స్థాయికి చేరుకోవడం అభినందనీయమని, తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన బండి సంజయ్ కు దేశంలోనే అత్యున్నతమైన హెూం శాఖ సహాయ మంత్రి పదవి రావడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాను న్న రోజుల్లో బండి సంజయ్ మరింత ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాం క్షించారు. వారి వెంట ఎంపిపి బండ మల్లేష్ యాదవ్, వినోద్ రెడ్డి, దా శరథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజి రెడ్డి, ముంజ శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్ లతో పాటు ఉన్నారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి

-జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని, వారికి సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు. అంతకుముందు ఆయా శాఖల అధికారులు తమ శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీ.ఎఫ్.ఓ బాల మణి, జడ్పీ సీఈవో ఉమా రాణి ఆయా శాఖల ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

## వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి కార్మికులకు ఉపాధి కల్పించాలి


**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులకు రావాల్సిన 10% యారన్ సబ్సిడీ గతంలో మాదిరిగానే తగ్గించకుండా వెంటనే విడుదల చేయాలని, వస్త్ర పరిశ్రమ సంక్షోభం నివారణకు వెంటనే చర్యలు తీసుకుని కార్మికులకు ఉపాధి కల్పించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందే కార్మికులకు సబ్సిడీ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించి 18 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసిందని ఉన్నారు. జౌళి శాఖ కమిషనర్ సబ్సిడీని కార్మికులకు అందించడంలో నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని, కార్మికులకు గతంలో మాదిరిగా సబ్సిడీని మీటర్ కు 50 పైసల నుండి రూపాయి వరకు తగ్గించి ఇస్తున్నందున కార్మికుల కష్టార్జితం కోల్పోవాల్సి వస్తుందని, కమిషనర్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పూర్తిగా సంక్షోభం నెలకొని కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ ధర్నాలో యూనియన్ జిల్లా నాయకులు నక్క దేవదాస్, గుండు రమేష్, సిరిమల్ల సత్యం, గణేష్ సబ్బని చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**సూర్య, వేములవాడ రూరల్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ అంగన్వాడీ కేంద్రం-1 లో శుక్రవారం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని పలువురు చిన్నారుల కు అక్షరాభ్యాసం చేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి మాట్లాడు తూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట, పాటలతో కూడిన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వా డీ కేంద్రంలో అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ ఆయా, చిన్నారులు, వారి తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

- ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్ జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు నోటుబుక్స్ పంపిణీ చేశారు. బడిబాట పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో విద్యాబోధన లభిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల ఎన్నిక ఏకగ్రీవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పాలిస్టర్ ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా ఆడెపు భాస్కర్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం అభివృద్ధి కోసం ఎన్నికలు అనివార్యమైనప్పటికీ సభ్యులు ఏకగ్రీవానికి మొగ్గు చూపారు. ఉపాధ్యక్షుడిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా రవి, సహాయ కార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి వస్త్ర వ్యాపారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు ప్రభుత్వంలో కర్షకులకు "కరెంట్" కష్టాలు

## - రైతుల మొర పట్టించుకోని అధికారులు. - ఆగమైతున్నామంటున్న అన్నదాతలు







**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వానకాలం సీజన్ ప్రారంభమైందంటే రైతులకు ముఖ్యంగా కరెంట్ అవసరాలు ఎక్కువగా ఉంటాయి. వరి నార్లు నాటు కోవడానికి, మొలకెత్తని విత్తనాల భూమిని తడుపుకోవడానికి తదితర వ్యవసాయ అవసరాలరీత్యా కరెంట్ అవసరం తప్పనిసరి.

అయితే గ్రామంలో రైతుల పొలాల వద్ద గత పది రోజుల క్రితం వీచిన గాలి వానలకు విద్యుత్ తీగలు తెగిపడి, స్తంభాలు నేలకొరగ డంతో కరెంటు సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ రైతులు పేర్కొంటున్నారు. గత పది రోజుల క్రితం వీచి న గాలివానలకు విద్యుత్ స్తంభాలు కిందపడి, విద్యుత్ తీగలు తెగి కిందపడి విద్యుత్ సరఫరా లేక పంటల సాగుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు సంబంధిత గ్రామ విద్యుత్ అధికారులకు ఎన్ని మార్లు చెప్పినా పట్టించు కోవడంలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.

అధికారులకు ఫోన్ చేస్తే పట్టించుకోవడంలేదని తెగిన విద్యుత్ వైర్లకు మరమ్మతులు చేసి విద్యుత్తు సరఫరా అందించాలని గత పది రోజుల నుండి అధికారుల చుట్టూ తిరిగిన లాభం లేదని పంటల సాగు చేయలేక, అధికారుల చుట్టూ తిరగలేక ఆగమైతు న్నామంటూ అన్నదాతలు ఆందోళన చెందుతు న్నారు. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రు లు , ఎమ్మెల్యేలు అధికారులకు అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరా అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ ఇక్కడ మాత్రం అవేవీ మాకు పట్టవన్నట్లు విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారని కర్షకులు పేర్కొంటున్నారు. రైతులు సొంత ఖర్చులతో కొనుగోలు చేసి తెచ్చుకున్న విద్యుత్ స్తంభాలను సైతం ఏర్పాటు చేయడం లేదని, కొన్ని చోట్ల నేలకు దగ్గరగా మనుషులకు పశు వులకు షాక్ తగిలే ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లతో ప్రమాదము పొంచి ఉందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని పేర్కొంటున్నారు. రైతు ప్రభుత్వమని చెప్పుకు ంటున్న నాయకులు, సంబంధిత ఉన్నతా ధికారులు వెంటనే స్పంది ంచి తమ కరెంట్ కష్టాలను పరిష్కరిం చాలని గంగారం గ్రామ అన్నదాతలు కోరుతున్నారు.

# ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేందుకు సిద్ధం కండి

## - అదనపు కలెక్టర్ పి రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి: 01**

ప్రకృతి వైపరీత్యాల సంభవానికి ముందే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శుక్రవారం రోజున %×ణూజ% సమావేశ మందిరంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ పై వివిధ జిల్లా, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరదలు, భారీ వర్షాల వలన ప్రమాదాలు, ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరగాలని అన్నారు. గత కాలం నకు సంబంధించిన అనుభవాలను ద్రుష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వలన ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ప్రణాళికలో సిద్ధం చేసుకోవాలని అన్నారు.



వచ్చే వర్షాకాలంలో ఎట్లాంటి ప్రమాదాలు, నష్టాలు జరుగకుండా, గత 2022 సంవత్సరంలో జరిగిన వాటిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ దిశగా అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వర్షాకాలంలో పారిశుధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం, రోగాలు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగు నీటి క్లోరినేషన్ నిర్వహించాలని తెలిపారు. చేరువులు, కుంటలు పొంగి పొరలే అవకాశం ఉన్నందున ప్రజల రావానాకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓ లు పి.మధుసూదన్, ఎన్. ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాస్, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

# ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొన్నప్పుడే అనుకున్న విజయాలను సాధించగలం

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే క్రమంలో ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్థవతంగా ఎదు ర్కొన్నప్పుడే అనుకున్న విజయాలతో పాటు పాఠాలను కూడా నేర్చుకోగలుగుతామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దన్గర్వాడి ఉన్నత పాఠశాలలో మ్యూజిక్, డ్రాయింగ్, టైలరింగ్ మొదలగు వాటి శిక్షణను పొందిన విద్యార్థులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, కలలకు ఎటువంటి అడ్డంకులు, ఆంక్షలు ఉండ వని వాటిని సాధించుకోవాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. ఇంజనీరింగ్ వంటి ఉన్న త విద్యను అభ్యసించినప్పటికీ విద్యాశాఖ అద్వర్యంలో42రోజులు దన్గర్వాడి పాఠశాలలో నిర్వహించిన శిక్షణ శిబిరం ద్వారా సంగీతం, చిత్రలేఖనం వంటి అదనపు బోధన తరగతులకు హాజరైన వారిని కలెక్టర్ అభినందించారు. ఇంజ నీరింగ్ విద్యార్థులు కూడా సంగీతం వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వడాన్ని చూసి చాలా సంతోషంగా అనిపించిందన్నారు. జీవన ప్రయా ణంలో ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయాన్ని గ్రహించాలని, మనం కనె కలలను కలలు గానే ఎన్ని అడ్డంకులు, బాధ్యతలు ఉన్న వాటిని అది గమించి నిజం చేసుకునేలా కృషిచేయాలని అప్పుడే జీవితంలో నిలదొక్కు కోగలమని, లక్ష్యా లను సాధించే క్రమంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని, అప్పుడే సునయాసంగా లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు కొత్త పాఠాలను కూడా నేర్చుకోలమన్నారు.



అనంతరం విద్యార్థులు నేర్చుకున్న సంగీతాన్ని వినిపించడంతో పాటు వారు తయారుచేసిన పేపర్ పూలకుండీలు, డ్రాయింగ్స్ మొదలైనవి కలెక్టర్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కోర్స్ డైరెక్టర్ గొట్టే ప్రమోద, కోర్స్ ఇంచార్జీ ఏనుగు ప్రభాకర్ రావు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరంతరం వెలుగుతున్న వీధి లైట్లు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామ పంచాయతీ లో వీధిలైట్లు నిరంతరం వెళుతున్న పట్టించు కొనేవారు లేరని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా వీధి లైట్ల ను సమయం ప్రకారం వేయాలని కోరుతున్నారు.



# తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డులు,విధుల్లో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డులు పెండింగ్ కేసులు, ఫంక్షనల్ వర్టికాల్స్ పనితీరు ఎస్పి అఖిల్ మహాజన్ పరిశీలించారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని,సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టాలని, మైనర్ డ్రైవింగ్ , నెంబర్ ప్లేట్ ట్యాపారింగ్,త్రిబుల్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ ల లై దృష్టి సారించాలని అన్నారు.ఎస్పీ వెంట ఎస్.ఐ సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

# పాఠశాల స్థాయి నుండే కరాటే నేర్చుకోవాలి

## - కరాటేతో మనోధైర్యం

## - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

కరాటే నేర్చుకోవడం వలన శరీర అవయవాలు గట్టిపడడమే కాకుండా మనోధైర్యం కలిగి ఉంటారని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి, మెడల్స్ సాధించిన విద్యార్థులతో పాటు అలాగే సమ్మర్ క్యాంప్ లో శిక్షణ పొంది కరాటే లో చక్కటి విన్యాసాలు ప్రదర్శించి, వివిధ స్థాయిలో బెల్టులు సాధించిన 40 మంది విద్యార్థులను శుక్రవారం ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ లో ఆది శ్రీనివాస్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే ప్రతి విద్యార్థి ఆ త్మరక్షణకై కరాటే నేర్చుకోవాలని సూచించారు. ప్రతిరోజూ సాయంత్రం ఏకాగ్రతతో సాధన చేయాలని, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నాన్,కరాటే కోచ్ కనికరపు రాజశేఖర్,యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుడిసె రాజశేఖర్,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వరి సాగులో మెళకువలు నేర్చుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

డ్రం-సీడర్ సాంకేతికతను ఉపయోగించి వరి సాగులో మెళకువలు నేర్చుకోవాలని మంథని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మురళి అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా మరియు వ్యవసాయ శాఖ పెద్దపల్లి సంయుక్తంగా డ్రం సీడర్ సాంకేతికతను ఉపయోగించి వరి సాగులో మెళకువలు అనే అంశం మీద శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంథని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మురళి ముఖ్య అతిథిగా విచ్చేసి డ్రం సీడర్ సాంకేతికతను ఉపయోగించి వరి సాగులో మెలకువల గురించి రైతులకు వివరించారు. కీటక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వై.వెంకన్న మాట్లాడుతూ



డ్రం-సీడర్ సాంకేతికతను రైతులు ఆచరిస్తున్నప్పుడు కలుపు యాజమాన్యం, అదే విధంగా చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఉద్యాన విభాగ శాస్త్రవేత్త బి.భాస్కర్ రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా రైతులని డ్రం సీడర్ సాంకేతికత వైపు ప్రోత్సహిస్తుందని, అదే విధంగా రైతులు క్షేత్రాలలో ఈ సాంకేతికతను పరిశీలించి విజయం సాధించామని తెలిపారు. ముత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పెల్లి మాట్లాడుతూ డ్రమ్స్ లీడర్ సాంకేతికత పని చేయు విధానంను ప్రత్యక్షంగా రైతులకు వివరించారు. విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ దత్తత గ్రామాల్లో డ్రమ్స్ సీడర్ ను రైతులకు పంపిణీ చేశామని, ఆసక్తి గల రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అద్దెకు తీసుకొని ఈ సాంకేతికతను వాడాలని, ఈ సాంకేతికత వలన రైతులకు చాలావరకు లాభాలు ఉన్నాయని, ముఖ్యంగా కూలీల ఖర్చు మరియు విత్తన ఆదా అదే విధంగా పంట 15 రోజుల ముందు చేతికి రావడం అంతేకాకుండా నీటిని కూడా సాధ్యమైనంత వరకు ఆదా చేసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం మరియు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల బియ్యం అక్రమ రవాణా చేస్తే చర్యలు: ఎస్ ఐ చిరంజీవి

**సూర్య మెట్‌పల్లి**



పేదలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని ఆక్రమంగా నిల్వచేసిన సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చిరంజీవి అన్నారు. శుక్రవారం పట్టణం నుండి మోర్తాడ్ కు అక్రమంగా తరలిస్తున్న 9 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వెల్లుల్ల గ్రామం వద్ద పట్టుకొని సీజ్ చేసి డ్రైవర్ జమాల్, ఓనర్ అప్సర్ అలీ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఘనంగా చేగువేరా జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



విప్లవ కారుడు, రచయిత, మేధావి , చేగువేరా జయంతి వేడుకలు శుక్రవారం రాత్రి హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఆయన చరిత్రను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సందెల వెంకన్న , చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం , సొల్లు బాబు, బాబు , రొంటాల సుమన్ , భీమోజు సదానందం, అన్నా డి సత్తి రెడ్డి, పొడిశెట్టి వెంకట రాజం,తిప్పారపు భువన చంద్ర, తాళ్లపల్లి అమరేందర్ గౌడ్ , డాక్టర్ తడికమళ్ళ శేఖర్, రామ్ రాజేశ్వర్, రామ్ సారయ్య, మొలుగూరి కొమరయ్య, కండే తిరుపతి, ఏనూరి అశోక్ , దాట్ల ప్రభాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రక్తదాతకు సన్మానం

**సూర్య జగిత్యాల**



రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాత చింత సుదీర్ ను సన్మానించి ప్రశంషా పత్రం అందజేశారు.జగిత్యాల పట్టణానికి చెందిన చింత సుదీర్ ఆయన మిత్ర బృందం జగిత్యాల చుట్టూ పక్కల యువత కొన్ని బ్లడ్ డోనార్స్ గ్రూప్ గా ఏర్పడి రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించుకున్నారు. జగిత్యాల , కోరుట్ల, మెట్పల్లి , ఆర్మూర్, నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వంటి నగరాలలో ఏ సమయంలో అయిన రక్తం అవసరం అని సమాచారం తెలియగానే తన మిత్రులతో ఒకరి నుండి మరొకరికి సమాచారం చేరవేసుకొని రక్తదాతలను పంపి రక్తాన్ని అందించారు. ఇప్పటివరకు రాష్ట్ర స్థాయిలో 6 వేల మందికి పైగా రక్తన్నీ అందించి ప్రాణధాతగా నిలిచారు.స్వయంగా సుధీర్ 54 సార్లు రక్తదానం చేయగా ఈయన సేవలను గుర్తించి ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని విరుపాక్షి గార్డెన్ లో చింత సుదీర్ ని సన్మానించి ప్రశంశ పత్రాన్ని అందించారు. అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, డిఎంహెచ్ఓ ఇంచార్జ సమీఉద్దీన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ప్రవీణ్, పోషక ఆహార నిపుణులు రిచా శ్రీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ మంచాల కృష్ణ,టీవీ సూర్యం, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, జిల్లా ఉత్తమ రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం రొంపి కుంట విద్యుత్ సబ్ స్టేషన్ లో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాజేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ తో పాటు ఇతరత్రా మరమ్మతుల కారణంగా విద్యుత్ కు అంతరాయం ఉంటుందని తెలిపారు.దీంతో రొంపికుంట, పేరపల్లి, నాగారం, గొల్లపల్లి, లింగాల, తదితర గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్న వడ్లకొండ రవిందర్

**సూర్య కొడిమ్యాల**



ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్ రాజ్ భవన్ లో శుక్రవారం రోజు తెలంగాణ రెడ్ క్రాస్ ఛైర్మెన్ అజయ్ మిశ్రా ఐఎఎస్,చేతుల మీదుగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన వడ్ల కొండ రవీందర్ బెస్ట్ మోటివేటర్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు తను స్వంత గా రక్త దానం చేస్తూ ఇతరులను ప్రోత్సహిస్తు వివిధ క్యాంప్ ల ద్వారా సేకరించి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కు సహకరించినందుకు ఈ అవార్డు ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెడ్ క్రాస్ ఛైర్మెన్ పెండ్యాల కేశవ రెడ్డి, సెక్రెటరీ రాధ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇ.పి ఆపరేటర్ ఎంపిక

**-ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అంతర్గత ఇ.పి ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. శుక్రవారం జిఎం కార్యాలయం నందు ఇ. పి ఆపరేటర్ ట్రైనింగ్ పోస్టుల భర్తీకి నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జీ-2, ఆర్జీ-3 మరియు ఏ.పి.ఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులు 332 మంది ఇ.పి ఆపరేటర్ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోగా, ఇటీవల వారికి హాల్ టికెట్ జారీ చేయడం జరిగిందని, అట్టి అభ్యర్థులకు రామగుండం-3 ఏరియా సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఈ నెల 18 నుంచి 20 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు అత్యంత పారదర్శకం గాను, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలో హాజరు కావాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా పరీక్షలకు హాజరుకావాలని తెలియజేశారు. ఎస్వోటూ జీఎం గుంజపడుగు రఘుపతి, ఏరియా సేఫ్టీ అధికారి సి.హెచ్. వెంకటరమణ, ప్రాజెక్ట్ అధికారి కుర్మా రాజేందర్, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్ర శేఖర్, సివిల్ డీజీఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మీనారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి లతో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గ్రామస్థుల ఆర్థిక సహాయం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం లోని కాపుల పల్లి గ్రామానికి చెందిన ఎస్ కే రాజ్ మహమ్మద్ ఇటీవల గుండెపోటు తో మృతి చెందగా గ్రామస్థులు అంతా ఏకమై ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి ఆర్థికంగా చేయూత నిచ్చెందుకు వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందించి రూ. 33,500 లను జమ చేసి వారి కుటుంబానికి అందించారు. గ్రామంలో ని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సహాయం చేసినందుకు పలు గ్రామాల ప్రజలు ఆదర్శం గా తీసుకోవాలని తెలిసిన పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రక్తదాతకు గవర్నర్ ద్వారా అవార్డు.

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని కి చెందిన పోతరవేని క్రాంతి కుమార్ కు గవర్నర్ ద్వారా అత్యధిక సార్లు రక్తదానం చేసిన దాతగా అవార్డు అందుకున్నారు.ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఈరోజు జూన్ 14 వ తేదీన హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జరిగే అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా పెద్దపల్లి జిల్లా నుండి మంథని బోయిన్ పేట్ కు చెందిన పోతరవేని క్రాంతి కుమార్ కు 48 సార్లు రక్తదానం మరియు 6 సార్లు ప్లేట్ లెట్స్ దానం చేసినందుకు ఎక్కువసార్లు రక్తదానం చేసినందుకు గాను అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ తనకు అవార్డు పొందడానికి ప్రోత్సహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ కి వైస్ చైర్మన్ తూమ్ రవీందర్ కి ఎం.సి మెంబర్ మేడగొని వెంకటేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే క్రమంలో 49 వ సారి రాజ్ భవన్ లో రక్త దానం చేసిన క్రాంతి కుమార్ ను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, వైస్ చైర్మన్ తూమ్ రవీందర్, మేడగోని వెంకటేష్ పలువురు మంథని వాసులు అభినందించారు.

## ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య గోదావరిఖని**



పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో రూ. 15 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇక్కడి స్టేడియం కు ప్రచారం నిమిత్తం వచ్చిన సమయంలో వాకర్స్, సీనియర్ సిటిజన్స్, యువ క్రీడాకారులు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, వారికిచ్చిన హామీ మేరకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయడం తన నైజమని, ప్రజలందరి మద్దతుతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా పయనింపజేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేస్తూ ప్రజాపాలనను కొనసాగించడం జరుగుతుందని, ఈ ఓపెన్ జిమ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాజ్ ఠాకూర్ కోరారు. వాకర్స్ టీం సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి వాకర్స్ , సీనియర్ సిటిజన్ లకు, యువ క్రీడాకారులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఉడకబెట్టిన కోడి గుడ్లు, అరటిపండ్లు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తోపాటు పలువురు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తీ చేయాలని వినతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటి పరిధిలో ప్రభు త్వం చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలు వెంటనే పూర్తీ చేయాలని బీజేపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం సమర్పించారు.అనంతరం మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్ పనులు గత ప్రభుత్వం హయంలో రెండు సంవత్సరాల క్రితం మొదలు పెట్టి మధ్యలోనే నిలిపి వేయడం వలన పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు.బారీ వెహికిల్స్ వెళ్లలేక బండ్లపై వెళ్లేవారికి చాలా ఇబ్బందిగా మారి ప్రమాదాలు జరగుతున్నా యన్నారు. వెంటనే సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తీ చేయకపోతే రానున్న రోజుల్లో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, అనుమాండ్ల రాజశేఖర్, తాడురి శివకృష్ణ, వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్, గుండేటి శివ, స్వర్గం కళ్యాణ్, కొత్త అఖిల్, పొన్నాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మోతేవాడ ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం

**సూర్య జగిత్యాల**

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాల మోతేవాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా. యన్. శ్రీనివాస్ మాట్లాడుచూ,ప్రపంచ ఆరోగ్య సంస్థ గత 20 సంవత్సరాలుగా, ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీని ప్రపంచ రక్త దాతల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వారి దానం కారణంగా, ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ప్రాణాల్ని కాపాడిన, రక్త దాతలకు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి ఈ రోజు ఒక అద్భుతమైన సదవకాశం అని తెలిపారు. రక్త దానం ప్రాముఖ్యత, ఎవరెవరు రక్తదానం చేయవచ్చు, రక్త దానంలో అపోహలను నివృత్తి చేసి,



బయాలను తొలగించి రక్తదానాన్ని ప్రోత్సహిచడం నాణ్యమైన రక్త మార్పిడి సంబందిత మెలకువలను నేర్పడం జరుగుచున్నది, గతంలో కంటే చురుకుగా, స్వచ్ఛంధంగా యువత, ఎందరో కార్యకర్తలు రక్తదానానికి ముందుకురావడం చాలా ఆనందకరమైన విషయం, అని తెలిపారు. దాతలు పత్యేకంగా ఒక వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి అత్యవసర సమయంలో అందుబాటులు వుండి, రక్త దానం ద్వారా, ప్రాణ దాతలుగా నిల్వడం జరుగుచున్నదని తెలిపారు. దాతలకు సన్మానం, సత్కారం వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వార వారిని ప్రోత్సహించడం, సాటివారిని ప్రాణాపాయ స్థితినుండి కాపాడటం జీవితంలో ఒక మరువలేని అపూర్వమైన, అద్భుతమైన సన్నివేశమని తెలిపారు. తరువాత స్థానిక విరూపాక్షి గార్డెన్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిలా ఇంచార్జి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సమియుద్దీన్, ప్రోగ్రాం ఆధికారులు, వైద్యాధికారులు, సహాయ మలేరియా అధికారి, సుపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గణేష్ కు అవార్డు

**సూర్య, కోరుట్ల టౌన్**



జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతోపాటు ఎనలేని సేవలు చేసిన రక్తదాతలకు అవార్డు సర్టిఫికెట్ ప్రదానోత్సవం శుక్రవారం చేసారు. ఈ సందర్భంగా కోరుట్లకు చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కటుకం గణేష్ ను ఘనంగా అభినందిస్తూ అవార్డు సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా అవార్డు సర్టిఫికెట్లు పొందిన రక్తదాతలు జగిత్యాల జిల్లాలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించి రక్తదాతాలను ప్రోత్సహిస్తూ వారిని గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మాకు తగిన గౌరవం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా రక్తదాతలు అందరి తరపున ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోజు రాజకుమార్, కతురోజ్ శ్రీనివాస్, మంచాల కృష్ణ, కొమురవెల్లి వేణుగోపాల్, వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సమిరుద్దీన్, టీవీ సూర్యం, ఏవిఎల్ఎన్ చారి, డాక్టర్ ప్రవీణ్, రామకృష్ణ, నరేష్, డాక్టర్ త్రిశ్నా తదితరులు పాల్గొన్నారు

## ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నగర సంకీర్తన

**సూర్య, రాయికల్**

రాయికల్ బస్తీ (ఇందిరా నగర్ )కాలనీ లో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ జాగరణ సమితి కార్యకర్త తిరుకోవెల సురేందర్ మాట్లాడుతూ హిందూధర్మం భారతదేశంలో జన్మించిన ఒక ఆధ్యాత్మిక సాంప్రదాయం అని, హిందూ ధర్మం అతి పురాతన మైన సంస్కృతి అని, దీనినే 'సనాతన ధర్మం' అని కూడా వ్యవహరించడం జరుగుతుంది అని అన్నారు.ధర్మం అనగా ఆచరణీయ కార్యం అని, మతమనగా అభిప్రాయ%శీ% అని,కానీ ఇప్పుడు మన బంధువులు కొందరు మన ధర్మాన్ని, మన తల్లిలాంటి మతాన్ని వదిలి ప్రలోబాలకులోనై మతం మారుతున్నారు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా మన హిందువులు ఐకమత్యంతో, మన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు శొంఠిగికర్ రాము,సంయోజక్ సుతారి రాజేష్,సహ సంయోజక్ కిషన్,అర్చకులు రాజేష్,కుర్మ మల్లారెడ్డి,నారాయణ,జ్యోత్స్న,శ్రీతన్య,రిషి మరియు బస్తీ వాసులు పాల్గొన్నారు.





## విద్యుత్ నెట్వర్క్ పటిష్టం చేయాలి

**- వరంగల్ సీజీఎం-ఐపీసీ తిరుమల్ రావు**

**సూర్య మెట్‌పల్లి**

పురాతన విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్ లలో లోపాలు సరిదిద్ది, నెట్వర్క్ ను ఆధునీకరించాలని, తద్వారా శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ వ్యవస్థ ను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించడానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని వరంగల్ చీఫ్ జనరల్ మేనేజర్-ఐపీసీ తిరుమల్ రావు అన్నారు శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఎస్ఈ,డీఈ లు,ఏడీఈ లు, ఏఈ లను ఉద్దేశించి మాట్లాడుతూ, పురాతన లైన్ లను, సబ్ స్టేషన్ లను గుర్తించి వాటి ఆధునీకరణకు అంచానాలు రూపొందించి పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ సెక్షన్ లో కనీసం ఐదు ట్రాన్స్ఫార్మర్లు ఎంపిక చేసి వాటి నిర్వహణను చేపట్టాలని తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులు తనిఖీ చేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.క్లిష్ట సమయాల్లో స్తంభాలు విరిగి విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే ఇతర ప్రాంతం నుండి తక్షణమే సరఫరా పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ లైన్లు నిర్మాణం ప్రతీ సబ్ స్టేషన్ కు చేయాలని అందుకు నిధుల కొరత లేదని పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మల్లాపూర్ మండలం వాల్గొండలో జరుగుతున్న ఆధునీకరణ పనులు ప్రత్యక్షంగా పరిశీలించి రైతుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేశారు.మల్లాపూర్ సబ్ స్టేషన్ పరిశీలించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని రాబోయే కాలంలో విద్యుత్ ప్రమాదాలను సున్నా స్థాయికి తగ్గించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఈ సత్యనారాయణ, డీఈలు తిరుపతి, గంగారం, రవీందర్, ఏడీఈలు మనోహర్, ఆంజనేయరావు, రాజ బ్రహ్మచారి, రాజు, నాగ చారి, ఏఈ లు అమరేందర్, రవి, నవీన్, మమత, నవీన్, ఏఏఓ లు శంకర్, వసంత్ డివిజన్ లో పనిచేస్తున్న 14 సెక్షన్ల ఇంజనీర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు పెన్సిల్ ఆర్ట్ చిత్రపటం బహుకరణ

**సూర్య జూలపల్లి**

మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కవి, చిత్రకారుడు గుండు రమణయ్య ఆయన గీసిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చిత్రపటాన్ని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలిసి విద్యార్థుల తో కలిసి అందించారు.కరీంనగర్ ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ కోర్స్ మే 1 నుండి జూన్ 11 వరకు 42 రోజులపాటు శిక్షణ శిబిరం నిర్వహించగా శిక్షణా కేంద్రంలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుండు రమణయ్య డ్రాయింగ్ ఇన్స్ట్రక్టర్ గా పనిచేశారు.తను గీసిన కలెక్టర్ కలెక్టర్ పమేలా సత్పతి పెన్సిల్ ఆర్ట్ ను విద్యార్థులతో కలిసి కలెక్టర్ కు బహుకరించగా ఆమె రమణయ్య ను విద్యార్థులను అభినందించారు. అద్భుతమైన పెన్సిల్ ఆర్ట్ లో విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వాలని సూచించినట్లు రమణయ్య తెలిపారు.

## ఎస్సి కార్పొరేషన్ ఈడిగా రాజ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఎస్సి కార్పొరేషన్ ఈడిగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఈడిగా వ్యవహరించిన లక్ష్మీనారాయణ నుండి అదనపు బాధ్యతలు స్వీకరించారు.

## పోష్టికాహారంపై అవగాహన కల్పించాలి

**- జిల్లా సంక్షేమ అధికారిణి వాణిశ్రీ**

**సూర్య జగిత్యాల**



అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పై అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ఎంత పని ఒత్తిడికి గురైనా ప్రభుత్వం అప్పగించే పనులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని అభినందించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలన్నారు. అలాగే ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. కేంద్రాలను సకాలంలో తెరిచి ప్రజలకు చేరువలో అంగన్వాడీ టీచర్లు మరిన్ని సేవలు అందే విధంగా చూడాలన్నారు

## శ్రీధర్ బాబుకు పీసీసీ చీఫ్ ఇవ్వాలి

**సూర్య మెట్‌పల్లి**



మంత్రి శ్రీధర్ బాబుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ ఓ ప్రకటనలో కోరారు. మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా వివాద రహితుడుగా ఉన్నాడని ఆయనకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే రాష్ట్రంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని శ్రీధర్ బాబును టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రకటించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒక ప్రకటనలో ఆయన కోరారు.

## పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలి: ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**సూర్య మెట్‌పల్లి**



గత ప్రభుత్వంలో కోరుట్ల నియోజ కవర్గం లో పెండింగ్ ఉన్న నిధుల ను మంజూరు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజ య్ కలెక్టర్ ను కోరారు. శుక్రవా రం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ యాస్మిన్ భాషను కలసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న మన ఊరు మన బడి నిధులతో పాటు గ్రామాల్లోని సర్పంచ్ ల నిధులను మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

## పదోన్నతులు కల్పించాలి

**- ఎన్పీడీసీఎల్ సిఎండి ని కలిసిన స్టేట్ సెక్రెటరీ జనరల్ శ్రీధర్.**

**సూర్య జగిత్యాల అర్బన్:**

జగిత్యాల: గత ఐదేళ్ల నుండి ఎన్పీడీసీఎల్ ఉద్యోగులకు పదోన్నతులు లేవని వెంటనే పదోన్నతులు కల్పించాలని, ఆన్ యూజుడ్ పోస్టులు భర్తీ చేయాలని, అలాగే ఆర్టిజన్ సమస్యలు పరిష్కరించాలని ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి కి స్టేట్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అయితే పదోన్నతుల విషయమై ఆందోళన చెందవద్దని పదోన్నతుల విషయంను పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా సీఎండీకి వివరించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షుడు తులసి రెడ్డి, ఐ ఎన్ టి యు సి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్ తదితరులు వారి వెంట పాల్గొన్నారు.